సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 18 । జూన్ । 2023



ఈఎన్‌సీ యోగా శిబిరాలు

సింథియా: యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈఎన్‌సీ ఆధ్వర్యంలో శనివారం పలు ప్రాంతాల్లో యోగా శిబిరాలు నిర్వహించారు.



రెండింతల పర్యవేక్షణ

ఇక నుంచి ప్రతీ మండలంలో ఇద్దరేసి మండల విద్యాశాఖాధికారులు(ఎంఈవో)లు అందుబాటులో ఉంటారు. 10లో

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక రైళ్లు

పుణ్యక్షేత్రాలను సందర్శించుకోవాలనే యాత్రికుల కోసం ఐఆర్‌సీటీసీ ప్రత్యేక రైళ్ల ప్యాకేజీ ప్రకటించింది. మొదటి సారిగా అయోధ్య వంటి ప్రాంతాలను కూడా ఈ టూర్‌లో సందర్శించే అవకాశం కల్పించింది. 10లో

న్యూస్‌రీల్

కాలుష్య నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న ప్రసాదరావు

టీచ్‌రోడ్డు: ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ డాక్టర్ పి.ప్రసాదరావు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం సీఐఐ ఆధ్వర్యంలో 'పరిశ్రమల చట్టాలు, పర్యావరణ నియమాలు'అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించడంతో పాటు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, ఒకవేళ జరిగితే వాతావరణం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సీఐఐ విశాఖపట్నం చైర్మన్ పి.పి.లాల్ కృష్ణ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కుల్లో పక్కాగా పర్యావరణ నిబంధనలు అమలు చేయడం ద్వారా ఆరోగ్యకర వాతావరణానికి దోహదపడతామన్నారు. కార్యక్రమంలో సీఐఐ వైస్ చైర్మన్ గ్రంధి రాజేష్, ఆదిత్య కామత్, డి.వి.ఎస్ నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసే వారిని గుర్తిస్తాం



మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్

దాబాగార్డెన్స్: ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసే ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో శనివారం హోటల్స్, రెస్టారెంట్, జొమాటో, స్విగ్గీ ప్రతినిధులతో నిషేధిత ప్లాస్టిక్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ముందుగా హోటల్స్, రెస్టారెంట్ యాజమాన్యాలు సహకరించాలని, పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిర్మూలన ఎంతో అవసరమని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని గుర్తించి సర్టిఫికెట్‌తో అభినందిస్తామన్నారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులను ప్రాజెక్టు డైరెక్టర్ యూసీడీ, మహిళా సంఘాల ద్వారా సప్లయ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హోటల్స్ అసోసియేషన్ సభ్యులందరూ సహకరించి దేశంలోనే విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని కమిషనర్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, వివిధ హోటల్స్, రెస్టారెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

20 నుంచి హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రిలో సుభోజనం

అగనంపూడి(గాజువాక): అగనంపూడిలోని హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రిలో రోగులు, వారి సహాయకులకు ఈ నెల 20వ తేదీ నుంచి సుభోజనం అందించేందుకు ఏర్పాట్లు చేశామని హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు నిష్కించన భక్తదాస ఓ ప్రకటనలో తెలిపారు. 'మన చుట్టూ పది కిలోమీటర్ల పరిధిలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడరాదు' అన్న శ్రీల ప్రభుపాద భక్తి వేదాంత స్వామి ఆశయాల మేరకు 2011లో కేజీహెచ్‌లో సుభోజన పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కేజీహెచ్‌తో పాటు రాష్ట్రంలోని పెద్దాస్పత్రుల్లో సుభోజన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలియజేశారు. హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రిలో ప్రస్తుతం మూడు వందల మందికి మధ్యాహ్న భోజన సౌకర్యం ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి టచ్ స్టోన్ ఛారిటీస్ ఆర్థిక సహాయం అందిస్తోందని, అక్షయ పాత్ర ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు.

పదింతల ప్రోత్సాహం

- ప్రతిభ చూపిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు రూ.14,05,000 ప్రోత్సాహకాల అందజేత
- 'జగనన్న ఆణిముత్యాలు'తో విద్యార్థుల్లో పోటీతత్వం: కలెక్టర్ మల్లికార్జున



ఇంటర్‌లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి, రూ.50 వేల నగదు పురస్కారం అందుకుంటున్న అగనంపూడి కళాశాల విద్యార్థిని సాయి హర్షిణి



కణితి హైస్కూల్ విద్యార్థిని జ్యోతికి ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, మేయర్ హరివెంకట కుమారి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్సీ కల్యాణి, ఎమ్మెల్యేలు వాసుపల్లి, నాగిరెడ్డి తదితరులు

జగదాంబ: 'జగనన్న ఆణిముత్యాలు'కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వరం అని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. జీవీఎంసీ 39వ వార్డులోని క్వీన్‌మేరీ పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి 'జగనన్న ఆణిముత్యాలు' అభినందన సభ జరిగింది. దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ మల్లికార్జున ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అమ్మఒడి, గోరుముద్ద, ఇంగ్లిష్ మీడియంలో బోధన, నాడు-నేడు, విద్యాకానుక తదితర పథకాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. అధికారులందరి కృషితో 10వ తరగతి ఫలితాల్లో జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు. 10వ తరగతి, ఇంటర్‌లోని ప్రతి గ్రూప్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారన్నారు. 'జగనన్న ఆణిముత్యాలు'లో భాగంగా జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన 102 మంది విద్యార్థులకు రూ.3,06,000, ద్వితీయ స్థానంలో నిలిచిన 99 మందికి రూ.1,98,000, తృతీయ స్థానంలో నిలిచిన 108 మంది విద్యార్థులకు రూ.1,08,000 అందజేశామన్నారు. పాఠశాల/కళాశాల స్థాయి, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు మొత్తం కలిపి రూ.14,05,000 ప్రోత్సాహకాలు అందజేసినట్లు వివరించారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ చైరపర్సన్ సుభద్ర మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రోత్సాహకాలు పొందిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులు రూపుదిద్దుకున్నాయని.. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఈవో చంద్రకళ మాట్లాడుతూ 2022 -23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 83 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈ నెల 20న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రోత్సాహకాలు అందుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను శాలువాలతో కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సత్కరించారు. నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, డీసీసీబీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు కోలా గురువులు, కె.కె.రాజు, బొల్లవరపు జాన్‌వెస్లీ, బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారాం, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, వైఎస్సార్ సీపీ నాయకులు కొండా రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

డిగ్రీ లెక్చరర్ల హర్షాతిరేకం

40 మంది ఏయూలో కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల లెక్చరర్లు

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఆన్ డ్యూటీపై పని చేస్తున్న ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల లెక్చరర్లను కొనసాగిస్తూ ప్రభుత్వ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 113 లెక్చరర్లను ఏయూలో మూడేళ్ల కాలానికి పని చేయడానికి ఆన్ డ్యూటీ(ఓడీ)పై అనుమతించారు. వీరిలో ప్రస్తుతం 40 మంది ఏయూలో వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్నారు. ఏయూ కోరిన విధంగా ఈ 40 మంది లెక్చరర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా తాజా రిజిస్ట్రార్‌కు అనుమతినిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. వీరికి సంబంధించిన వేతనాలు, ఇతర అలవెన్స్‌లను విశ్వవిద్యాలయం నిధుల నుంచి చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏయూలో చేరిన ఈ 40 మంది లెక్చరర్లను వెంటనే రిలీవ్ చేయాలని సంబంధిత డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించింది. దీనిపై వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ స్పందిస్తూ ఏయూ విజ్ఞాపనను పరిశీలించి కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ.. లెక్చరర్లు శనివారం వర్సిటీలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అర్థశాస్త్ర విభాగాధిపతి ఎస్.పుల్లారావు మాట్లాడుతూ తమకు వర్సిటీలో మరింత కాలం పనిచేసే అవకాశం కల్పించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాజనీతిశాస్త్ర విభాగాధిపతి ఆచార్య జి.వీర్రాజు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ బోధనతో పాటు పరిపాలన బాధ్యతలు అప్పగించిన వర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు. సీహెచ్ మధుసూదనరావు, కె.రాజ మాణిక్యం, ఎ.సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువకులను కాపాడిన లైఫ్‌గార్డ్స్



యువకులను తీరానికి తీసుకుని వచ్చిన లైఫ్‌గార్డ్స్

కొమ్మాది: కెరటాల్లో చిక్కుకున్న యువకులను లైఫ్ గార్డ్స్ కాపాడారు. వివరాలివీ. ప్రముఖ పర్యాటక ప్రాంతం రుషికొండ బీచ్‌లో గడిపేందుకు శనివారం ఆరిలోవకు చెందిన ఎల్.దుర్గాప్రసాద్, టి.గణేష్ వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీరం వద్ద సరదాగా గడిపి.. సాయంత్రం స్నానం చేసేందుకు సముద్రంలో దిగారు. ఆ సమయంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో ఒక్కసారిగా కెరటాలు బలంగా రావడంతో వీరిద్దరూ చిక్కుకున్నారు. ఇది గమనించిన లైఫ్‌గార్డ్స్ సూరాడ నూకరాజు, మైలిపిల్లి చందు అప్రమత్తమై.. సురక్షితంగా వారిని తీరానికి తీసుకొచ్చారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో టార్గెట్ నంబర్ వన్

- ఉన్నతాధికారులు సంసిద్ధం కావాలి
- 'ఆర్‌ఆర్‌ఆర్' పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

దాబాగార్డెన్స్: స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో విశాఖ నగరాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు సన్నద్ధం కావాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఉన్నతాధికారులను ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ఉన్నతాధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతీ పాయింట్‌ను పర్యవేక్షిస్తూ ముందుకెళ్లాలన్నారు. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్)పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ జోన్‌లో ట్రిపుల్ ఆర్ సెంటర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అన్ని ప్రాసెసింగ్ సెంటర్లకు, వాటర్ బాడీలకు జియో ట్యాగింగ్ చేయాలని, భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపునకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పట్టణ ప్రణాళికాధికారిని ఆదేశించారు. గార్డెన్స్ ఆధునికీకరణ, ప్లాస్టిక్ వ్యర్థాలతో కళారూపాలు చేపట్టాలని, ఎకో వైజాగ్, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులపై అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

2న గిరి ప్రదక్షిణ

- 3న ఆలయ ప్రదక్షిణ
- ఏర్పాట్లపై ఈవో భ్రమరాంబ సమీక్ష



సమీక్ష చేస్తున్న ఈవో భ్రమరాంబ

సింహాచలం: ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని వచ్చే నెల 2న జరిగే గిరి ప్రదక్షిణ, 3న జరిగే ఆలయ ప్రదక్షిణలను అన్ని శాఖల సమన్వయంతో వైభవంగా నిర్వహిస్తామని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈవో డి.భ్రమరాంబ తెలిపారు. గిరి ప్రదక్షిణ, ఆలయ ప్రదక్షిణలకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై శనివారం ఆమె పోలీస్, ఆర్టీసీ, జీవీఎంసీ, వైద్య ఆరోగ్యశాఖ, ఫైర్, దేవస్థానం తదితర శాఖల అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈసారి ఆరు లక్షల మంది వరకు గిరి ప్రదక్షిణ చేస్తారని, లక్ష నుంచి లక్ష యాభైవేల మంది సింహగిరికి దర్శనానికి వస్తారని, జూలై 3న ఆలయ ప్రదక్షిణల్లో 15 వేలమంది వరకు పాల్గొంటారని అంచనా వేసినట్టు ఈవో తెలిపారు. 32 కిలోమీటర్లు మేర దారి పొడవునా ఏర్పాటు చేయాల్సిన స్టాళ్లు, మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాట్లపై చర్చించారు. కొండచుట్టూ సుమారు 25 ప్రదేశాల్లో స్టాళ్లు, 10 మెడికల్ క్యాంపులు, 12 ప్రదేశాల్లో 17 అంబులెన్స్‌లు, 22 ప్రదేశాల్లో 220 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసే విషయంపై మాట్లాడారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులతో సమీక్షించారు. సింహగిరిపైన, కొండదిగువ తొలిపావంచా వద్ద క్యూలైన్ల ఏర్పాటు, పుష్పరథం రూట్ మ్యాప్, 3న అన్నదాన భవనంలో కదంబం, దద్దోజనం అందించే ఏర్పాటుపై చర్చించారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు, ఏడీసీపీ జోన్-2జి.శ్రీనివాసరావు, ఏసీపీలు అన్నెపు నర్సింహమూర్తి, రాజీవ్‌కుమార్, సీఐలు నరసింహారావు, ఎం.అప్పారావు, అశోక్‌కుమార్, డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, ట్రస్ట్‌బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలతో సమీక్ష

గిరిప్రదక్షిణ, ఆలయ ప్రదక్షిణల సమయంలో భక్తులకు సేవలందించే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో శనివారం దేవస్థానం పరిపాలన కార్యాలయంలో ఈవో భ్రమరాంబ సమీక్ష నిర్వహించారు.

19న మహిళా కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

దాబాగార్డెన్స్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, ఎస్ఐఐటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19న ఐసీఐసీఐ బ్యాంక్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి తెలిపారు. రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగానికి సంబంధించి ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న డ్రైవ్‌లో 25 ఏళ్ల లోపు వయసు గల యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకు 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులన్నారు. జీతం ఏడాదికి రూ.2.6లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఉంటుందని, రాష్ట్రంలోనే ఉద్యోగం కల్పించనున్నట్టు కళాశాల జేకేసీ కో-ఆర్డినేటర్ అరుణపద్మ తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన యువత తమ బయోడేటా, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు ఒరిజనల్, జిరాక్స్, రెండు పాస్‌పోర్టు ఫొటోలతో ఫార్మల్ డ్రెస్ వేసుకుని ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

'ఈ-శ్రమ్'తో కార్మికులకు సామాజిక భద్రత

- సహాయ కార్మిక కమిషనర్ మోహనలక్ష్మి
- అర్హులు నమోదు చేసుకోవాలని సూచన

సీతంపేట: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఈ-శ్రమ్'లో వివరాలు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక కమిషనర్ ఎస్.మోహనలక్ష్మి ఒక ప్రకటనలో కోరారు. వ్యవసాయ కూలీలు, ఇళ్లల్లో, దుకాణాల్లో పని చేసేవారు, తోపుడు బండి వ్యాపారులు, పాల వ్యాపారులు, చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు , ఈఎస్ఐ, పీఎఫ్ సభ్యత్వం లేని 16 నుంచి 59 వయసు గల వారు ఈ- శ్రమ్‌లో నమోదుకు అర్హులని తెలియజేశారు. మొబైల్ ఫోన్ నంబరుతో అనుసంధానమైన ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాసు పుస్తకం, నామినీ ఆధార్ కార్డుతో అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్‌లోని కార్మిక శాఖ కార్యాలయాన్ని పనివేళల్లో సంప్రదించాలని తెలిపారు. లేదా సమీప సీఎస్‌సీ సెంటర్‌లో అయినా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల రెండు లక్షల ప్రమాద బీమా, లబ్ధిదారుల ఖాతాకు నేరుగా నగదు బదిలీ వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఉచితమని, ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేదని పేర్కొన్నారు. నమోదు కోసం ఎవరైనా డబ్బు వసూలు చేస్తే కార్మికశాఖ అధికారుల దృష్టికి తేవాలని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

Happy Father's Day **ఫాదర్స్‌డే శుభాకాంక్షలు** - Advt Feature


అత్యంత వైభవంగా 20న రథయాత్ర


రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇస్కాన్ విశాఖ శాఖ అధ్యక్షుడు సాంబదాస్ తదితరులు

డాబాగార్డెన్స్: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) విశాఖ శాఖ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఈ నెల 20న అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు ఇస్కాన్ విశాఖ శాఖ అధ్యక్షుడు సాంబదాస్, కార్యక్రమ కో ఆర్డినేటర్ నితాయి సేవిని తెలిపారు. శనివారం నగరంలోని ఓ హోటల్లో రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వలే ఈ ఏడాది కూడా జగన్నాథ, బలదేవ, సుభద్రాదేవిని వేర్వేరుగా మూడు రథాల్లో ఒకేసారి ఊరేగిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. మరో చిన్న రథంపై ఇస్కాన్ సంస్థాపకాచార్యుడు ప్రభుపాదుల విగ్రహమూర్తి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రథయాత్ర అలంకరణకు ఒడిశాలోని పిప్పిలి నుంచి ప్రత్యేక అలంకరణ సామగ్రి తీసుకురావడం జరిగిందన్నారు. ఎక్కడా లేని విధంగా రథగోపురం ఎత్తును ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా తగ్గించుకునే/పెంచుకునే వెసులుబాటు ఇస్కాన్ విశాఖ రథయాత్ర ప్రత్యేకతగా పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు పాతజైల్‌రోడ్డులో గల పార్కింగ్ ప్రాంతం నుంచి బయలుదేరి ఎల్ఐసీ, అంబేడ్కర్ విగ్రహం, డాబాగార్డెన్స్, జగదాంబ జంక్షన్ చేరుకొని, అక్కడి నుంచి వాల్తేర్ అప్‌రోడ్డు మీదుగా సిరిపురం వద్ద గల గురజాడ కళాక్షేత్రంకు రాత్రి 7 గంటలకు చేరుకుంటుందని చెప్పారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

నాన్నా నీకు వందనం

- ఎల్లలు లేని తండ్రి ప్రేమ
- నేడు అంతర్జాతీయ పితృ దినోత్సవం



మహారాణిపేట : నాన్న ప్రేమకు ఎల్లలుండవు. పిల్లలకు ఎలాంటి కష్టం తెలియకుండా పెంచి పెద్ద చేసేందుకు తండ్రి కష్టపడతాడు. కుటుంబ అవసరాల కోసం తన సుఖాలను పక్కన పెట్టి శ్రమిస్తాడు. అలాంటి తండ్రిని పితృదేవుడిగా కీర్తిస్తూ ప్రతి ఏటా జూన్ మూడో ఆదివారం ఫాదర్స్‌డే జరుపుకోవడం ఆనవాయితీ. అమెరికాకు చెందిన సోనారా స్మార్ట్ డాడ్ అనే మహిళ కుటంబం కోసమే ఆలోచించే తండ్రి కోసం ఏదైనా చేయాలని ఆలోచించి నాన్న కోసం తొలుత ప్రచారం మొదలు పెట్టారు. దాని ఫలితంగానే 1910 నుండి ఫాదర్స్‌డే జరుపుకుంటున్నాం.

ఎంతో నేర్చుకున్నాం



మా తండ్రి (ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.రవిశంకర్) నుంచి మేం ఎంతో నేర్చుకున్నాం. వృత్తిలో ఎన్ని వత్తిడిలున్నా మాతో స్నేహితుడిలా ఉంటారు. తరచు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు తీసుకెళుతూ కుటుంబ సభ్యులను ఆహ్లాదపరుస్తూ ఉంటారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తన ఆయన దగ్గరే నేర్చుకున్నాం.

-బి.రిషిక్, ఒమేగా ఆస్పత్రి ఎండీ రవిశంకర్ కుమారుడు

విలువలు నేర్పించారు



మా తండ్రి పూర్ణ చంద్రరావు (భూమాత రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్)నాకు విలువలు నేర్పించారు. ఇంట్లో ఎప్పుడూ సరదాగా ఉంటారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని పేదలకు వైద్య సేవలు అందిస్తాను. మా తండ్రి ఆశయాలు నెరవేరుస్తాను.

- డా.తాళ్లూరి ప్రశాంత్, భూమాత రియల్ ఎస్టేట్ ఎండీ కుమారుడు

సేవాదృక్పథం ముఖ్యమని చెబుతారు



నేను ఎంఎస్‌సీ కంప్యూటర్స్ చేశాను. నా తండ్రి వనకూరు మధుసూదనరెడ్డి సహకారం, ప్రోత్సాహంతో సేంద్రియ ఉత్పత్తుల వ్యాపారం చేస్తున్నాను. మనం ఏం చేసినా సేవాదృక్పథం ముఖ్యం అని ఆయన అంటారు. ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా జీవించాలని నాకు చెబుతుంటారు.

- వనకూరు లక్ష్మీతేజ, సత్య నేచురల్స్

మంచితనానికి మారుపేరు మా తండ్రి



మంచికి, మానవత్వానికి మారుపేరు మా తండ్రి వైశ్యరాజు పాల్గుణరాజు. ఆయన అందరికీ ఆత్మీయ బంధువు. ఆయన వద్ద నుంచి క్రమశిక్షణతో పాటు మరెన్నో మంచి విషయాలు నేర్చుకున్నాను. ఇంకా నేర్చుకుంటాను.

వైశ్యరాజు భద్రగిరిరాజు

కప్పాకప్పా నీలాలు.. కురవాలి వర్షాలు


జగన్నాథపురంలో కప్ప కప్ప నీలాలు నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): జగన్నాథపురంలో కప్పాకప్పా నీలాలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఓ కర్రకు కప్పను కట్టి ఊరంతా తిప్పారు. కప్పపై నీళ్లు పోస్తూ గ్రామంలోని దేవాలయాల వద్ద అభిషేకాలు చేశారు. వానలు కురవాలి, చెరువులు నిండాలంటూ కప్పను ఊరేగించారు. గ్రామస్థులు ఇచ్చిన బెల్లం,బియ్యంతో ప్రసాదాన్ని తయారు చేసి అందరికీ పంచారు. బాల గణపతి భజన బృందం,బంటు ఆనంద్,భీముని జగన్నాథం, గ్రామస్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాల కోసం, వానదేవుని అనుగ్రహం కోసం కప్పా కప్పా నీలాలు నిర్వహించడం ఆనవాయితీ. జూన్ రెండవ పక్షం వచ్చినప్పటికీ వర్షాలు కురవకపోవడంతో పాటు, వడగాడ్పులు వీస్తుండడంతో జనం అల్లాడిపోతున్నారు.దీంతో వానదేవుని కరుణ కోసం ఇలా పూజలు చేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

HOME TUITIONS

- S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 94904 30125 [V- 4499]

Real Estate

AGRICULTURE LAND FOR SALE

- 10 ఎకరాలు వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. కోడూరు గ్రామం, బాడంగి మండలం విజయనగరం. ఫోన్ : 93984 79721, 94403 05444 [V- 1941]

BUILDING & CONSTRUCTION

- Quality Materialతో అన్ని ఏరియాలలో Individual / Duplex Houses and Aparmtents Constructions చేయబడును. Developments చేయబడును. ఫోన్ : 70934 61404 [V- 2490]

FLATS FOR SALE
1350 sft WEST facing
@ SEETHANNA GARDENS
near Punjab Hotel Jn.
MADHAVADHARA
contact: 95502 55999

FLATS FOR SALE
MVP Colony, 3 BHK, Each floor single Flat, 2300 Sft. Luxury New Flats, North Facing like individual House (Flats) with premium specifications at Sector-11, MVP Colony, VISAKHAPATNAM
9000922731, 9866122731

FLATS FOR SALE
2 BHK, 1225 Sft & 1110 Sft.
NEW FLATS
VAISAKHI SKYLINE
YANDADA, VIZAG
8184815118
8520957200

FLATS FOR SALE
Ready to occupy: 2BHK , 3BHK Flats, in PVR Luxury Avenue Apartments Near Gayatri Engineering College, Astalakshmi Temple Back Side, DRK Raju Layout, Kommadi, Madhurawada
8978333888, 9966597755

COMMERCIAL SAPACE FOR SALE

- For Sale - Commercial Beach View Luxury Hotel Apartment @ Bheemili Beach front - East facing- 5 Floors. Cont : 98666 99996 [V- 10615]

FLAT FOR SALE

- Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]
- 3 BHK Flat For Sale, (50L) 1380 Sq.Ft Second floor. Located next to Spencer's Supermarket in Sri Nagar, Gajuwaka, Visakhapatnam. Contact: 9490132964, 9505652946 [HA-2307]
- 2BHK - 950 Sft. (F.F / N.F) UDS 43.4 Sq. Yds F.8, 43-12-6/8, 27 Yrs Old, Vani Apartments, Subbalaxmi Nagar, Dondaparthi, VSP-16. Cost : 48.00 Lakhs. @ 89192 49796 [V- 578]
- 3 BHK WF Flat For Sale. 1425 Sft, Yendada Gated Fully Furnished, Puja Room, A/C Gym, Swimmingpool, Walking Track, Children Park, CC Camara Extra. Include all Sft Rs.5850/-. Ph : 77320 78736 [V- 794550]
- 2 BHK Flats For Sale, North Facing, 800 Sft, Bike Parking, No Lift, Madhavadhara, MNR Park. Near Lansum. Ph : 97040 88221 [V- 1933]

INDUSTRIAL LAND FOR SALE
విశాఖపట్నం, గాజువాక ఆటోనగర్ E-Block లో Industrial Use Land 2300 చ॥గ॥లు + బిల్డింగ్ అమ్మకంనకు కలదు. West 80 Ft Road & South 40 Ft. Road. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే సంప్రదించండి.
Ph : 93467 74134

PLOT FOR SALE
2000 Sq.yds West Facing 2nd bit from NH-5, @ Saipriya Layout, Madhurawada
93937 40888

- Dlx. Flat for sale, 1110 Sft. 2 BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to Occupy. Ph : 98666 66900, 97003 67967 [V- 3681]
- అచ్యుతాపురం, సిరిపురం గార్డెన్ లే అవుట్‌లో 3 BHK, 1400 Sft. ఫ్లాట్స్ & సుజాతనగర్‌లో 2 BHK, 1100 Sft ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టు ఆక్యూపే. ఫోన్ : 62811 59714, 89855 07567 [V- 6620]
- 1170 Sft, 1050 Sft Ready to Occupy. Beside Sheelanagar Ayyappa Swamy Temple. Walkbull Distance in NH-16. ఫోన్ : 63027 30218 [V-10682]
- 1750 sft Ready to Occupy P.M. Palem 1st bus stop. 1125 & 1065 sft lost bust stop. 9440129192, 9615566666. [C-785783]
- Ready to move 2bhk 1050sft E/W face flats for sale in vmrda layout & pollutions free zone, rera approved at ragarapuvalasa. 9866746418 [G-7094]

HOUSE FOR SALE

- పెందుర్తి, జుత్తాడలో 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ G+1 2BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీ. దూరం మరియు 6 లైన్స్‌కి 1/2 దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 776944]
- దువ్వాడ రైల్వే స్టేషన్ సమీపంలో ఇండిపెండెంట్ హౌస్ (100, 150 గజాల్లో, కార్ పార్కింగ్‌తో 2 BHK కట్టి ఇవ్వబడును). బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83677 76479, 99480 51578 [V- 10646]

LEASE / RENT

- చినముషిడివాడ జం॥ నుండి 1/2 కి.మీలో 3 ఫ్లోర్స్ (ఫ్లోర్ వైజ్ 2000 Sft.) 6000 Sft (Opp : బస్టాప్ 60 Ft రోడ్) కమర్షియల్ లీజు / అద్దె పద్ధతిపై కలదు. ఫోన్ : 98495 54873 [V- 2488]

LAND FOR SALE

- భీమిలి దొరతోట రోడ్డులో 1 Acr, ఆనందపురం హైవేలో 2 Acr, VZM కలెక్టర్ ఆఫీసు దగ్గర 2 Acr, గిడిజాల దగ్గర 1 Acr, సింహాచలం రోడ్డులో 20 సెంట్లు, దబ్బందలో 7 Acr. ఫోన్ : 70138 69898 [V-1904]
- For Sale 163 Acres Single-bit Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Express way, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally (D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com [HA-26811]

PLOT FOR SALE

- ఆనందపురం - తగరపువలస NH-5 ఫేసింగ్‌లో 784 చ॥గ॥ సైట్ అమ్మకానికి కలదు. మరియు తగరపువలసలో వుడా బిట్స్ కలవు. ఫోన్ : 73968 18349 [V- 10692]
- టీపా టౌన్‌షిప్ వారి VMRDA + RERA Plots : 40' రోడ్స్, డ్రైనేజ్, టీ గార్డ్స్, కాంపౌండ్ వాల్ Etc సదుపాయాలతో కలెక్టరేట్‌కు 2 1/2 కి.మీ., JNTU జంక్షన్ + సీతం కాలేజ్ నుండి 1 కి.మీ., కొండ కరకాం గ్రామం అనుకొని రెసిడెన్షియల్ ఏరియా తక్కువ ధరకే అమ్మకంనకు కలదు. ఫోన్ : 79931 94136, 81794 20528 [V- 1615]
- భోగాపురం Int. ఎయిర్‌పోర్ట్ & 6 లేన్ హైవేకి దగ్గరగా VMRDA & రేరా అప్రూవ్ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొనే కస్టమర్లకు 400 గ్రా॥ సిల్వర్ + 4 గ్రా॥ గోల్డ్ ఉచితం. ఈ ఆఫర్ ఈ నెలలో 200 చ॥గ॥ కొన్నవారికి. ఫోన్ : 77570 57758. లోన్ సౌకర్యం కలదు. [V- 2724]
- Pendurthi Janachaitanya Layout, Near Railway Station. 30x60=200 Sq.yds. East, 30x59=195 Sqyds. West. Ph : 94401 08869 [V- 6157]
- దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా 3 కి.మీ. దూరంలో, కోరాడ, గెద్దపేట నందు ఊరికి అనుకొని శుభగృహ వెంచర్ నందు 275 చదరపు గజాలు, నార్త్, వెస్ట్ కార్నర్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ : 83286 05065, 88859 18909 [V-1922]

CHANGE OF NAME
I, PAILA NEELAVENI, W/o. PAILA DEVENDRA, R/o. D.No.1-6, Sugguvanipeta Vill, Naupada Post, Santabommali Mdl, Srikakulam Dist, Andhra Pradesh -532211, have changed my name from PAILA RAJU (Old Name) to PAILA NEELAVENI (New Name). Hence after all my documents and correspondence will continue with my new name PAILA NEELAVENI.

- భోగాపురం హైవేకి 5 కి.మీ. దూరంలో చిన్నభర్తివలస దగ్గర రెడ్ శాండిల్ ఫామ్ ల్యాండ్. 100 గజాలు 5,99,999/-. రిజిస్ట్రేషన్ ఉచితం. ఫోన్ : 95732 82377 [V-1945]
- నర్సీపట్నం దగ్గరలో శ్రీ గంధం మొక్కలు భూమి 200 గజాలు 5 లక్షలు మరియు అచ్యుతాపురం మెయిన్‌రోడ్‌లో వుడా ప్లాట్లు తక్కువ ధరకు అమ్మకానికి కలవు. ఫోన్: 98857 88083 [V- 1903]
- NH-16 ఆనందపురం - పెందుర్తి 6 లైన్స్ హైవేకు ఆనుకొని శొంఠ్యాం దగ్గరలో 250 గజాలు & 100 గజాలు రెండు బిట్లు అమ్మకంనకు కలవు. సంప్ర : 78937 65837 [V- 776945]
- 5 లక్షలకే 111 గజాలు గ్రేటర్ విశాఖ మున్సిపాలిటీ - 77 వార్డు వెంటనే ఇల్లు కట్టుకొనేలా 166, 200 గజాల బిట్లు 40 కలవు. EMI కలదు. ఫోన్ : 73864 14017 [V-794470]
- విజయనగరం అయినాడ జం॥ 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200, 600 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలాలు అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2696]
- అనకాపల్లి AMAL కాలేజి దగ్గర గెస్టుహౌస్, లాండ్ కన్వెన్షన్ & మహాగని మొక్కలతో 100 గజాలు : 3,99,999/- మాత్రమే. సులభ వాయిదాలతో సంప్ర : 86885 66693 [V-2846]
- మధురవాడలో 3000 గజాలు మరియు Airport Bhogapuram వరకు అర ఎకరము నుంచి 100ac వరకు NH16 ఆనుకొని కమర్షియల్ లే అవుట్ పర్పస్ ల్యాండ్స్ కలవు. కొన్న, అమ్మిన సంప్రదించండి. శిరుగుడి వాసు 9866029694. [S-1154300]

RENT

- 2200 sq.ft, E/F, 3bhk,spacious Apartments in LB Colony for rent . Perfect vasthu. Bank & Govt Employees only. Nr"ushodhaya jn", 9701672950 [C-785871]

SITE FOR SALE

- ఐనాడ జం॥ దగ్గరలో, కోస్ట్ దగ్గరలో టేకు మొక్కలతో & NH-5 Rd. ప్రక్కన & నరసన్నపేట దగ్గరలో 200 చ॥గ॥లు చొప్పున హౌస్ సైట్స్ అమ్మకంనకు కలవు. ఫోన్ : 91001 08540 [V- 794654]

TO - LET

- To-Let Available in Sheelanagar. APT Renuka Enclave with 2 Bedroom and Puja Room and Car Parking. Ph : 63040 22768, 99662 78179, 70363 83471 [V-776775]
- 4 BHK Independent 3000 Sft + Flat @ Seethammadhara, Nr. Doctors Colony Suitable for Office / Residence. Contact : 98481 92347 [V- 639]

Services

- సిబిల్ ప్రాబ్లమ్స్ ఉన్న పర్సనల్ లోన్స్ బ్యాంకు ద్వారా చేయబడును. ఫోన్ : 6302057842 [WB-11569]

BUSINESS OFFER

- సుజాతనగర్‌లో 400 గజాలు షెడ్ కలిగి క్యాటరింగ్, హోమ్ ఫుడ్స్‌కు అనువైన సామగ్రి అమ్మకంతో పాటు షెడ్ లీజుకు ఇవ్వబడును. ఫోన్ : 93932 02060, 80190 01155 [V- 958]
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]
- ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384 [H-189201]

మరిన్ని క్లాసిఫైడ్స్ 9వ పేజీలో

భగవంతుని అత్యుత్తమ బహుమతి నాన్న..

- డా॥ రమణమూర్తి టి.
చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ & కీ హోల్ సర్జరీ స్పెషలిస్ట్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్


డా॥ రమణమూర్తి టి.
MS (Ortho) NIMS, FRAS (Germany)
Chief Joint Replacement & Keyhole Surgery Specialist, Consultant Orthopedic Surgeon

Q1 Hospitals HEALTH CITY - VIZAG Centre for Excellence in Joint Replacement Surgeries

అమ్మ ప్రాణం పోసి జీవమిస్తే ఆ ప్రాణానికి వ్యక్తిత్వాన్ని నేర్పి ఈ ప్రపంచాన్ని పరిచయం చేసే తొలి గురువు నాన్న. మనలో ఆనందాన్ని నింపి.. అల్లారుముద్దుగా పెంచి.. మనలోని లోపాలను సరిచేస్తూ.. మన భవితకు పునాదులు వేస్తూ.. మన గమ్యానికి దారి చూపేది నాన్న. మనం తినే తిండి.. కట్టుకునే బట్ట.. చదివే చదువు.. తనవల్లే వచ్చాయని ఒక్క రోజు కూడా భావించని ప్రత్యక్ష దైవమే నాన్న. గెలిచినప్పుడు ఆనందంగా పది మందికి చెప్పుకుని, ఓడినప్పుడు మన భుజం తట్టి గెలుస్తావులే అని దగ్గరికి తీసుకునే వ్యక్తి నాన్న ఒక్కడే. జీవితంలో ఎప్పుడు ధైర్యాన్ని కోల్పోయినాసరే గుర్తుకి వచ్చేది నాన్న. నాన్న చూపిన బాటలో విజయం ఉంటుందో లేదో తెలియదు కానీ అపజయం మాత్రం ఉండదు. భగవంతుని నుండి మనం పొందిన అత్యుత్తమ బహుమతులలో ఒక బహుమతి పేరు నాన్న. అందుకే ప్రతి ఏడాది జూన్ మూడవ ఆదివారాన్ని పితృదినోత్సంగా జరుపుకుంటున్నాము. చాలా మంది పురుషులతో పాటు స్త్రీలు, ముఖ్యంగా వృద్ధులు పని వత్తిడి, వయసు రీత్యా, వివిధ కారణాలతో ఆర్థరైటిస్ (కీళ్ళ నొప్పులు)తో బాధపడుతున్నారు. వారికి రోబోటిక్ అసిస్టెడ్ కీళ్ళమార్పిడి చికిత్స ద్వారా ఉపశమనం కలుగజేయవచ్చును.

రోబోటిక్ అసిస్టెడ్ కీళ్ళ మార్పిడి వల్ల కలిగే ఉపయోగాలు : 1) కస్టమైజ్డ్ ప్లానింగ్, 2) రోబోటిక్ ప్రెసిషన్, 3) కాన్సిస్టెంట్ పెర్ఫార్మెన్స్.

ఆర్థరైటిస్ అంటే ఏమిటి? రెండు ఎముకలు కలిసి కీళ్ళు తయారవుతాయి. ఎముక చివరి భాగంలో తెల్లని మృదులాస్థి (కార్టిలేజ్) వలన నొప్పి లేకుండా నడవడం సాధ్యమవుతుంది. వయసు వలన, జాయింట్ గాయాల వలన, రుమేటిక్ ప్రాబ్లమ్ వలన ఈ కార్టిలేజ్ అరగడాన్ని ఆర్థరైటిస్ అంటారు.

మోకాళ్ళ అరుగుదల నివారణ మార్గాలేమిటి? శరీర బరువు నియంత్రించుట, మంచి ఆహారం తీసుకోవడం, క్రమ పద్ధతిలో ఫిజియోథెరపి చేయడం.

ఆర్థరైటిస్ లక్షణాలు ఏమిటి? నొప్పి, వాపు, రాపిడి వలన శబ్దాలు, మెట్లు ఎక్కలేకపోవుట, క్రింద కూర్చోలేకపోవడం.

ఆర్థరైటిస్ అందరికీ వస్తుందా? జన్యుపరంగా, వయస్సు, జీవన విధానం మీద ఆధారపడి ఉంటుంది.

ఆర్థరైటిస్‌ను నివారించవచ్చా? పూర్తిగా రాకుండా నివారించలేము. కానీ కొంత వరకు వ్యాధి లక్షణాలు రాకుండా కొన్ని ఏళ్లు పొడిగించవచ్చు.

కీళ్ల మార్పిడి పనిచేస్తుందా? చక్కగా పనిచేస్తుంది. ప్రపంచంలో కొన్ని వందల వేలాదిమంది ఈ ఆపరేషన్ ద్వారా శాశ్వతంగా నొప్పిలేకుండా నిటారుగా నడవగలుగుతున్నారు.

సర్జరీకి ఎంత సమయం పడుతుంది? సుమారు 2 గంటలు.

ఎన్నేళ్లవరకు ఈ ఆపరేషన్ ఉపయోగపడుతుంది? సుమారుగా 20 సం॥లు

రెండింటికీ ఒకేసారి కీళ్ళ మార్పిడి ఎందుకు? తక్కువ ఖర్చు, త్వరగా కోలుకోవచ్చు.

తగిన సౌకర్యాలు భారతదేశంలో లభించవేమో? అన్ని సౌకర్యాలు మన వైజాగ్‌లోనే మన సెంటర్ వద్దే లభిస్తున్నాయి. కంప్యూటర్ నావిగేషన్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి రోబోటిక్ కీళ్ల మార్పిడి ఇక్కడే జరుగును.

ఏమైనా సమస్యలు ఉంటాయా? ఇన్‌ఫెక్షన్, డి.వి.టి. వంటివి రావచ్చును.

ఆపరేషన్ తరువాత ? 2వ రోజు నుండి నడక ప్రారంభించవచ్చును. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాలి. 3 రోజుల్లో ఇంటికి వెళ్లిపోవచ్చు. కుట్లు 15 రోజులు తరువాత విప్పబడతాయి. పేషెంట్ వాహనాలు నడుపవచ్చును, విదేశాలు ప్రయాణించవచ్చును.

కీళ్ళమార్పిడి చికిత్స Q1 హాస్పిటల్‌లో మాత్రమే ఎందుకు చేసుకోవాలి?

- కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలలో ప్రసిద్ధిగాంచిన డా॥ రమణమూర్తి టి. గారి నేతృత్వంలో అత్యంత అనుభవజ్ఞులు, నిపుణులైన వైద్యుల బృందం మరియు సిబ్బంది ఉన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్.
- కీళ్ళ మార్పిడికి ప్రత్యేకించి Q1 హాస్పిటల్ నందు ప్రపంచ స్థాయి అడ్వాన్స్‌డ్ లామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు కలవు.
- ప్రపంచ దేశాలలో లభించే ప్రతి కృత్రిమ జాయింట్ (Implant) Q1 హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నవి.
- కీళ్ళ వ్యాధులను నిర్ధారించే అన్ని రకాల రేడియాలజి సదుపాయాలు కలవు.

మన డాక్టర్ రమణమూర్తి టి. గారి గురించి..

- ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌ను మరియు కంప్యూటర్ నావిగేషన్ టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన డాక్టర్.
- అత్యధిక సంఖ్యలో కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ గత 20 సం॥లలో 20 వేలకి పైగా విజయవంతంగా మోకాళ్ళ మార్పిడి చేసిన ఘనత.
- జాయింట్ రీప్లేస్‌మెంట్ & ఆర్థోస్కోపిక్ ఫెలోషిప్ - ఫ్రీ యూనివర్సిటీ- బెర్లిన్ - జర్మనీ.
- నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్ నందు ఆర్థోపెడిక్ పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఆంధ్రా మెడికల్ కాలేజీలో MBBS.
- అన్ని రకముల జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు (Knee, Hip, Shoulder, Elbow) మరియు Complex Trauma చేయు నైపుణ్యత.
- ఆర్థోస్కోపి (కీ-హోల్ జాయింట్ సర్జరీ) ద్వారా లిగమెంట్ రీకన్‌స్ట్రక్షన్ & మెనిస్కస్ రిపేర్.
- అకాడిమిక్ ఎక్సలెన్స్ - రాష్ట్ర & జాతీయ స్థాయిలో అనేక ఉత్తమ ర్యాంకులు.

అపాయింట్‌మెంట్ కోసం : 0891-2868686, 9966700002 ADVT

నాన్నకు పిల్లలే ప్రపంచం

- డాక్టర్ రవిశంకర్
ప్రముఖ అంకాలజిస్ట్, ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్


డా॥ బి.రవిశంకర్ (అంకాలజిస్ట్)
MD (CMC Vellore) DNB (RT)
MRCP, ECMO (Med. Onc)
FESTRO (Rad Onc.) PDCR, OCTT, MBA
Managing Director: OMEGA Hospitals

ఎన్నో బాధ్యతల్ని నెత్తిన మోస్తూ.. పిల్లల్ని పెంచి పెద్ద చేస్తాడు తండ్రి. తన కలలు, ఆశయాలు, ఆశలు అన్నీ వదిలేసుకొని.. పిల్లలే ప్రపంచంగా భావిస్తాడు. వాళ్లకు ఓ జీవితాన్ని అందిస్తాడు. వాళ్లు తప్పటడుగులు వేసిన ప్రతిసారీ.. సరిదిద్దే బాధ్యతను తనే మోస్తాడు. ఎన్ని చేసినా, ఏం చేసినా.. ఇవేవీ పిల్లలకు తెలియనివ్వడు. వారి ఆనందంలోనే తన ఆనందాన్ని వెతుక్కుంటాడు. నాన్న ప్రేమను అర్థం చేసుకోవడం అంత తేలిక కాదు. అందుకు మనకు నాన్నంత హృదయం, లోతుగా ఆలోచించగలిగేంత మనసు ఉండాలి. అందుకే ప్రతి ఏడాది జూన్ మూడవ ఆదివారాన్ని పితృదినోత్సంగా జరుపుకుంటున్నాము. చాలా మంది పురుషులు పని వత్తిడి, వివిధ కారణాలతో పలు వ్యాధుల బారినపడుతున్నారు. ముఖ్యంగా పురుషులు ఎదుర్కొనే వ్యాధులలో ప్రోస్టేట్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్‌లు ఎక్కువ.

ప్రోస్టేట్ క్యాన్సర్ : ప్రోస్టేట్ క్యాన్సర్ అనేది ప్రోస్టేట్‌లో వచ్చే క్యాన్సర్. ప్రోస్టేట్ అనేది మగవారిలో ఒక చిన్న వాల్‌నట్ ఆకారపు గ్రంథి, ఇది స్పెర్మ్‌ను పోషించే మరియు రవాణా చేసే సెమినల్ ద్రవాన్ని ఉత్పత్తి చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. అనేక ప్రోస్టేట్ క్యాన్సర్లు నెమ్మదిగా పెరుగుతాయి మరియు ప్రోస్టేట్ గ్రంథికి పరిమితం చేయబడతాయి. అక్కడ అవి తీవ్రమైన హాని కలిగించవు. వాటికి తక్కువ చికిత్స లేదా చికిత్స అవసరం లేదు. ఇతర రకాలు దూకుడుగా ఉంటాయి మరియు త్వరగా వ్యాప్తి చెందుతాయి. ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్సతో, ప్రోస్టేట్ క్యాన్సర్ తరచుగా చాలా నయం అవుతుంది. తక్కువ సంఖ్యలో వ్యక్తులకు, వ్యాధి దూకుడుగా ఉంటుంది మరియు ఇతర శరీర భాగాలకు త్వరగా వ్యాపిస్తుంది. మీ ప్రమాద కారకాల ఆధారంగా ఉత్తమ స్క్రీనింగ్ షెడ్యూల్‌తో మీ క్యాన్సర్ ఎంత నెమ్మదిగా పెరుగుతోంది లేదా దూకుడుగా ఉంది అనే దాని ఆధారంగా వైద్యులు ఉత్తమ చికిత్స ఎంపికలను సిఫారసు చేయవచ్చు. ప్రోస్టేట్ గ్లాండ్ అనేది బ్లాడర్, యురెత్రాకు దగ్గరగా ఉంటుంది. దాంతో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చినప్పుడు యూరినరీకు సంబంధించిన లక్షణాలను ఎక్కువగా ఎదుర్కొంటారు. ఇదే లక్షణాలు క్యాన్సర్ ప్రారంభ దశలో ఎక్కువగా ఉంటాయి. కాకపోతే ఈ లక్షణాలు అనేవి ట్యూమర్ యొక్క సైజు, లొకేషన్‌పై ఆధార పడి ఉంటాయి. యురినేషన్ సమయంలో ఇబ్బంది, లేక నొప్పిని ఎదుర్కోవడం, యూరినేషన్ సమయంలో మంట, నొప్పి మొదలగు ఇబ్బందులు ఎదుర్కో వడం, రాత్రి సమయంలో ఎక్కువ సార్లు యూరిన్ రావడం, యూరిన్ ఇన్ఫెక్షన్, యూరిన్‌లో రక్తం రావడం, సెమెన్‌లో రక్తం రావడం, బ్లాడర్ కంట్రోల్‌లో లేకపోవడం, ఎజాక్యులేషన్ అప్పుడు నొప్పి కలగడం, ఎరెక్టైల్ డిస్ఫంక్షన్ వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ప్రాథమిక స్థాయిలో ఉన్న వారికి సీరమ్ PSA టెస్ట్ (రక్త పరీక్ష) ద్వారా వ్యాధి తొలి దశను గుర్తించవచ్చును, వ్యాధి తీవ్రతను కూడా నిర్ధారించవచ్చును.

లంగ్ క్యాన్సర్ : ఊపిరితిత్తులలో నియంత్రణ లేని కణితిలు ఏర్పడినప్పుడు దానిని ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్ పురుషులలో అత్యధికంగా గుర్తించబడిన రెండవ క్యాన్సర్. ఊపిరితిత్తుల క్యాన్సర్ రేటు జాతీయంగా తగ్గుతున్నాయి. తక్కువ మంది వ్యక్తులు సిగరెట్లను తాగడం మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్సలు మెరుగుపడటం వలన రోగ నిర్ధారణ తర్వాత ఎక్కువ కాలం జీవిస్తున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సిగరెట్ తాగడం మొదటి కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇతర రకాల పొగాకును ఉపయోగించడం ఇంట్లో లేదా కార్యాలయంలో ఆస్బెస్టాస్ లేదా రాడాన్ వంటి పదార్థాలకు గురికావడం మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క కుటుంబ చరిత్రను కలిగి ఉండటం వలన కూడా సంభవించవచ్చు. మన రోగనిరోధక శక్తి పొరపాటున మన మీదే దాడి చేయడంవల్ల తలెత్తే జబ్బులు, ఎక్స్‌రేలు, వాతావరణంలో ఉండే రేడియేషన్, అరుదుగా జన్యువులు కూడా ఈ క్యాన్సర్‌కు కారణం కావొచ్చు. లంగ్ క్యాన్సర్ వ్యాప్తి చెందే వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ స్టార్టింగ్ స్టేజిలో.. కొందరు వ్యక్తులకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఊపిరి తిత్తుల క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి శస్త్రచికిత్స చేయగలిగితే 90శాతం, రెండో దశలో 70 శాతం వరకూ నయం చేయొచ్చని వైద్యులు అంటున్నారు. విడవకుండా దగ్గు, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, కళ్లల్లో రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, గొంతు బొంగురు పోవటం, ముద్ద మింగడంలో ఇబ్బంది, ఆయాసం, బ్రాంకైటిస్, న్యుమోనియా, జ్వరం, నిస్సత్తువ, కామెర్లు, తలనొప్పి-వాంతి, నాడీ సమస్యలు లాంటి లక్షణాలు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారిలో కనిపిస్తాయి. నాన్-స్మాల్ సెల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న వ్యక్తులు శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ లేదా ఈ చికిత్సల కలయికతో చికిత్స చేయవచ్చు. చిన్న సెల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న వ్యక్తులు సాధారణంగా రేడియేషన్ థెరపీ మరియు కీమోథెరపీతో చికిత్స పొందుతారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. సెల్: 9849123256. ADVT